భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

14, సెప్టెంబర్ 2025, ఆదివారం | భారత్ సమాచార్

# 'కియోస్క్' యంత్రాలతో భక్తులకు సేవలు సులభతరం: ఈవో వెంకట్ రావు



**భారత్ సమాచార్, యాదాద్రిభువనగిరి జిల్లా:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం నుంచి 'కియోస్క్' యంత్రాలు అందుబాటులోకి రాగా... వీటిద్వారా భక్తులకు అందించే సేవలు మరింత సులభతరమవుతాయని ఆలయ ఈవో వెంకట్ రావు తెలిపారు. ఆలయానికి కెనరా బ్యాంక్ విరాళంగా ఇచ్చిన రూ.10 లక్షల విలువైన ఆరు కియోస్క్ యంత్రాలను అందుబాటులోకి తెచ్చారు. ప్రసాద విభాగంలో మూడు యూనిట్లు, అద్దె గదులు, డోనర్ సెల్, వ్రత మండపంలో ఒక్కో యూనిట్ చొప్పున ఏర్పాటు చేసిన కియోస్క్ యంత్రాల పనితీరును ఈఓ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

కియోస్క్ యంత్రాల వినియోగం వల్ల భక్తులు దర్శన టికెట్లు, వ్రత టికెట్లు, ప్రసాదం టికెట్లతో పాటు ఆలయంలో నిర్వహించే అన్ని రకాల పూజలు, కైంకర్యాలకు సంబంధించిన టికెట్లను డిజిటల్ పేమెంట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. తద్వారా భక్తులు ఆయా టికెట్ల కోసం గంటల తరబడి క్యూలైన్లు, కౌంటర్ల వద్ద పడి గాపులు పడాల్సిన అవసరం తప్పుతుందన్నారు. ఆలయానికి కియోస్క్ యంత్రాలను విరాళంగా ఇచ్చిన కెనరా బ్యాంక్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

© 2025 Bharath Samachar